# గాలి బప్పన



# ఏటి ఒడ్డున

-- మూలా సుబ్రహ్మణ్యం

# అంకితం



అక్షరాలనే అక్షింతలుగా జల్లిన నాన్న

శ్రీ మూలా గురునాధ రావు గారి స్మృతికి...

# పరిచయం

“ప్రతి శిశు జననం మానవ జాతి మీద భగవంతునికి మిగిలి ఉన్న నమ్మకాన్ని నిరూపిస్తుంది” అన్నట్టే ప్రతి కవిజననం మన భాష మీద మనకున్న ఆశను రెట్టింపు చేస్తుంది. తెలుగు భాష మనుగడపై ఈ మధ్య కొందరు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దానితో బాటు కవిత్వం, ఇతర కళల గురించి కూడా. ఐతే, నాకు ఈ నిరాశావాదం మీద పెద్ద నమ్మకంలేదు. జీవంలాగే, కవిత్వం కూడా తన మనుగడకు కావలసిన ఆధారాల్ని తప్పక పదిలపరుచుకుంటుంది. ప్రతి తరంలోనూ కవిత్వాన్ని సృజించేవాళ్ళు, ఆరాధించేవాళ్ళు, దానికోసం తీవ్రంగా తపించేవాళ్ళు ఎదురౌతూనేఉంటారు. వీరి సంఖ్య పరిమితమే కావచ్చు గాని వీరు చిరంజీవులు. యువతరం కవుల్లో ఉండాల్సిన తీవ్రమైన ఆకాంక్ష, తపన, ఉత్సాహం నాకు సుబ్రహ్మణ్యంలో కనిపిస్తాయి. సరైన పరిశ్రమ తోడైతే, మంచి కవిగా మారటానికి యివి దోహదపడతాయి.

“రక్షతి రక్షితః” అన్న సూత్రం ధర్మానికి, వృక్షానికే కాకుండా, కవిత్వానికి కూడా వర్తిస్తుంది. కవిత్వం జీవితాన్ని వెలిగిస్తుంది. కాంతిమయం చేస్తుంది. ఐతే, కవి కూడా ఎంతో జాగ్రత్తగా దాన్ని కాపాడుకోవాలి. నిరంతరం కవిత్వ స్పృహ కలిగిఉండాలి. ఈ కాలంలో కవిత్వం వృత్తిగా బతుకుతున్నవాళ్ళు చాలా తక్కువమంది. అధికశాతం ఇతరేతర వృత్తులలో కొనసాగుతూ కవిత్వ రచన చెయ్యాలని ఆశపడుతున్నవాళ్ళే. అంతమాత్రం చేత కవిత్వం అప్రధానమైపోతుందని అనుకోనక్కర్లేదు.కవిత్వం వీరికి జీవనోపాధి కాకపోవచ్చు గాని, అది వారి జీవనాధారం. దానికి తగిన సాధన, క్రమ శిక్షణ అలవాటు చేసుకుంటే

పూర్తికాలం కవిగా కొనసాగవచ్చు. ఆ రకమైన హామీ తన కవితల ద్వారా సుబ్రహ్మణ్యం మనకు యిస్తున్నాడు. ఇందులో కావేరి నది మీద రెండు పద్యాలున్నాయి.

మొదటిది:

ముందు ముందు ఎన్ని కల్మషాలు
కలుపుకుంటుందో తెలియదు గానీ
ఇక్కడ మాత్రం ఈ నది
పురిటి బిడ్డలా ఎంత స్వచ్ఛం!
(తల కావేరి)

రెండవది :

అల్లిబిల్లిగా నన్ను తాకిన
చల్లని ఈ సెలయేటి స్పర్శలో
కళ్ళన్నీ తెరుచుకోగా
ఒళ్ళు మరిచి మాయమై

సెలయేటి అడుగున
మిల మిలా మెరుస్తూ
ఏటి పాటకి శ్రుతి కలుపుతున్న
తోటి గులకరాళ్ళ మధ్య
తేటగా నా హృదయం.
(సెలయేటికి)

ఈ రెంటిలోనూ స్వచ్ఛత లేదా తేటదనం ప్రస్తావించబడటం యాదృచ్ఛికం కాదనుకుంటాను. కవిత్వానికి ముఖ్యంగా కావలసింది స్వచ్ఛత - మనసులో, భావనలో, భాషలో, కవిత్వంపై ఉండే మమకారంలో. జన్మ స్థానంలో నదిలా కవిత్వ సృజనలో మనసు స్వచ్ఛమౌతుంది. ఎంత మలిన పడ్డా, నీటి అడుగున గులకరాయి తేట పడినట్టే, కవిత్వంలో ఓలలాడిన మనసు తేట పడుతుంది.

కవికి కావలసిన మరొక ముఖ్యమైన లక్షణం జిజ్ఞాస, అన్వేషణ. సుబ్రహ్మణ్యం అనేక కవితలలో ఏదో తెలుసుకోవాలనే ఆసక్తి, సమాధానాల కోసం తనలోకి తాను తొంగిచూసుకొనే నిజాయితీ కనిపిస్తాయి.

"కవిత్వమనే దుర్భిణి సృష్టించి
హృదయంతరాలలోకి
దీక్షగా చూస్తే, వర్ణనాతీతం
కనిపించిన ఆ దృశ్యం
దుర్భిణి సహాయంతో
హృదయంలోకి చూస్తున్న దృశ్యాన్ని
దుర్భిణి సహాయంతో
చూస్తున్న నేనే" (దుర్భిణి)

ఈ కవి కొన్ని సార్లు మౌలిక ప్రశ్నలు వేస్తాడు. ఒక తాత్విక ధోరణిని ప్రదర్శించే ప్రయత్నం చేస్తాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=460